ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 17 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4

క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాలకు
## పుస్తకాలు పారదర్శకంగా ఆడిట్ నిర్వహించాలి
మహిళా సంఘాలను బలోపేతం కోసం కృషి చేయాలి
పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్
4

ఆదిలాబాద్ జిల్లాలో
# మంత్రుల పర్యటన

**18 19 20 తేదీలలో జిల్లాకు ఇద్దరు మంత్రుల రాక**
**జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క పొంగులేటిల పర్యటన ఖరా రు**
**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇద్దరు మంత్రులు పర్యటించ నున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, జిల్లా ఇన్చార్జి మం త్రి ధనసరి సీతక్క, రెవెన్యూ మంత్రి పొంగిలేటిల జిల్లా ప ర్యటన ఖరారు అయింది. ఈ నెల 18,19, 20 మూడు రో జులపాటు జిల్లాలో పర్యటిం చనున్నారు. జిల్లాలో పలు అ భివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన, ప్రారంభోత్సవాలు ని ర్వహించనున్నాన్నారు. ఈ సం దర్భంగా బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రు ల పర్యటన సందర్భంగా ఏ ర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడి ప్రాజెక్టు అధికారి ఖుష్బూగుప్త లు బుధవారం ప రిశీలించారు.

**మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





భోరజ్ మండలం పూసాయి గ్రామంలో ఏర్పాటు చేయను న్న భూ భారతి రెవెన్యూ సద స్సులో రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొ నను న్న సందర్భంగా బుధవా రం మంత్రి పర్యటన ఏర్పాట్ల ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. రాష్ట్ర ప్రభు త్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబా టులోకి తీసుకువచ్చిన సందర్భంగా మంత్రి చే ప్రారం భించే భూ భారతి ..మిగతా 2లో



ప్రభుత్వ పాఠశాల వంట గదిలో
## పురుగుల మందు కలిపిన వ్యక్తి అరెస్టు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**
**మధ్యాహ్న భోజన వంట సా మాగ్రికి పురుగుల మందు పూ సిన వ్యక్తి అరెస్టు**
**ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పా ఠశాలలో ఘటన**
**టీచర్ అప్రమత్తతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు**
**ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు.**
**విచారణ కొనసాగింపు**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** విద్యార్థుల పై విష ప్రయోగం చేసిన నిందితుడిని పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. జి ల్లాలో సంచలనం రేకెత్తించిన ఈ ఘటన ను పోలీసులు చేధించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.ఆది లాబాద్ జిల్లా ఇచ్చోడ మండ లం ధర్మపురి గ్రామంలో ప్రాథ మిక పాఠశాలలో శనివారం, ఆది, సోమవారాలు సెలవులు ఉండడంతో పాఠశాల పూర్తిగా మూసి వేశారు. మంగళవారం ఉదయం పాఠశాల భవనం లో ని వంటగది తాళం పగల గొట్ట బడి ఉండడంతో అందులో ఒ క పాత్రలో బకెట్ లో తెలుపు వర్ణంతో నీరు ఉండడం అదేవి ధంగా వంటగది సామాగ్రికి విజి ల్స్ కి ఆ అనుమానిత కలుషి త నీరు ఉండటంతో అనుమా నం వచ్చిన టీచర్ ప్రతిభ ..మిగతా 2లో

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ఎమ్మెల్యే పాయల శంకర్**

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి) అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల స మస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యేను అవుట్ సోర్సింగ్ జిల్లా జేఏసీ సభ్యులు కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడి నప్పటికీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ఎక్కడి కక్కడే ఉన్నాయన్నారు. ఉద్యోగులకు అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై రానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు బండ శీను. స్వామి రాకేష్ సంతోష్ విజయ్ కుమార్ నరేష్ తదితరులున్నారు.



20 ఇంద్రవెల్లి సభకు
## భారీ జనం రావాలి
తుడుందెబ్బ
రాష్ట్ర కొకన్వినర్ గోడం గణేష్
వాల్ పోస్టర్స్ విడుదల
4

# విద్యార్థులపై విషప్రయోగం

**30 మంది విద్యార్థులకు తప్పి న ముప్పు**

**నీటి ట్యాంకు లో పురుగుల మందు కలిపిన దుండగులు**

**ధర్మపురి ప్రాథమిక పాఠశాల లో ఘటన**

**పోలీసులకు ఫిర్యాదు**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామం లో ఉన్న ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులపై విషప్రయోగం జ రిగింది. అయితే సిబ్బంది అప్ర మత్తత వల్ల సుమారు 30 మం ది విద్యార్థులకు ప్రాణహానీ త ప్పింది. విద్యార్థులు తాగే నీటి ట్యాంకులో దుండగులు పురు గుల మందు కలిపారని సిబ్బం ది గుర్తించారు. అలాగే మధ్యా హ్నభోజన సామగ్రి పై కూడా చల్లారు. ఈ మేరకు ధర్మపురి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాల హెచ్ ఎం ప్రతిభ పోలీసు లకు ఫిర్యాదు చేశారు.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాల కు గత శనివారం, ఆదివారం సెలవులు రావడం తో సిబ్బంది పాఠశాలలో వంట గదికి తాళం వేసి వెళ్లారు. సోమవారం ఉదయం వంట చే సేందుకు పాత్రలు కడిగే సమ యంలో చెడు వాసన, నురగ లు వచ్చాయి. అప్రమత్తమైన సిబ్బంది చుట్టూ చూడగా పు రుగుల మందు డబ్బా కనిపిం చింది. తాగు నీటి ట్యాంకు లో నూ దాన్ని కలి పినట్లు వారు గుర్తించారు. విద్యార్థులను తా గునీటి కుళాయిల వైపు వెళ్ల కుండా చూశారు. మధ్యాహ్న భోజనం వండలేదు. దీంతో ఆ పాఠశాలలో చదువుతున్న ము ప్పై మంది విద్యార్థులకు పెను ముప్పు తప్పింది. వెంటనే పా టశాలప్రధానోపాధ్యాయురాలు ప్రతిబ ఇచ్చోడ పోలీసులకు సమాచారం అందించి పిర్యా దు చేశారు. వెంటనే ఇచ్చోడ పోలీసులు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కు సమాచారం అం దించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఇచ్చోడ పోలీసులు రంగంలోకి దిగి ఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. ఎస్పీ సూచనల మేరకు పోలీసులు దీనిని సీరి యస్ గా తీసుకుని ఇచ్చోడ మండలం ధరంపురి గ్రామ పా ఠశాలలో నీటి ట్యాంకులు విష ప్రయోగం జరిపిన నిందితుడు సోయం కిష్టును అదుపులోకి తీసుకున్నారు. విచారణ జరిపారు. అసలు విషయం బయటపడింది. నిందితుడు దొరికాడు. విష ప్రయోగం కు గల కారణాలను రాబట్టే పని లో పోలీసులు ఉన్నారు. ఒక్క సారిగా ఉపాధ్యాయులు, వి ద్యార్థుల తల్లి దండ్రులు, వి ద్యార్థులు ఊపిరి పీల్చుకున్నా రు.



## కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై ఈడి చార్జ్‌షీట్ పట్ల నాయకుల నిరసన

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐ సీసీ అగ్ర నేతలు సోనియా గాం ధీ, రాహుల్ గాంధీ లపై ఈడీ ఛార్జ్ షీట్ నమోదు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండి స్తోందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.ఏఐసీ సీ, టీపీసీసీ పిలుపు మేరకు బుధవారం పెద్ద ఎత్తున హాజరై న కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప ట్టణంలోని ఆయన క్యాంపు కా ర్యాలయం నుండి నిరసన ర్యా లీ చేపట్టారు. కేంద్రంలోని బీజే పీ ప్రభుత్వం , ఈడీ కి వ్యతిరే కంగా నినాదాలతో హోరెత్తిం చారు. ఎప్పుడో పాత బడిపో యిన కేసులో మోదీ ఈడీ అ త్యుత్సాహంతో తమ నేతల ను ఆ కేసులో దోషులుగా చిత్రీ కరించేందుకు కుట్రలు పన్నుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. బీహార్ లో రానున్న ఎన్నిక లలో తమ కూటమి గెలవ బో తుందని, ఎదో చేసి అక్కడ ప్ర భావం చూపించాలన్న ఎత్తుగ డలో భాగమే ఈ తప్పుడు కే సులన్నారు. వెంటనే వారిపై పెట్టిన కేసులను ఉపసంహరిం చుకోవాలని, లేని పక్షంలో కాం గ్రెస్ పార్టీ తడాఖా చూపెడతా మని హెచ్చరించారు. ఈ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ పట్ట ణ కాంగ్రెస్ నాయకులు కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కొత్త ప్రభాకర్ రెడ్డి పై రాజ ద్రోహం కేసు పెట్టాలి

తెలంగాణలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కూలుస్తామన్న కొత్త ప్రభాకర్ రెడ్డి పై రాజద్రోహం కే సు పెట్టాలని ఆదిలాబాద్ కాం గ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కం ది శ్రీనివాస రెడ్డి డిమాండ్ చే సారు. బుధవారం పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలి సి పట్టణంలో ఆయన నిరసన ప్రదర్శన చేపట్టారు.కేసీఆర్ కేటీ ఆర్ కొత్త ప్రభాకర్ రెడ్డి ల ఫ్లెక్సీ లు పట్టకుని వ్యతిరేకంగా ని నా దాలు చేసారు.కేసీఆర్, కేటీ ఆర్ అండ చూసుకుని రెచ్చిపో యి మాట్లాడుతున్న కొత్త ప్రభా కర్ రెడ్డి, ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాన్ని కూలుస్తామని మాట్లాడటం వారి అహంకారా నికి నిదర్శన మన్నారు. ప్రజ లకు సన్న బియ్యం ఇస్తున్నం దుకు కూలుస్తారా ..మంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకూ కూలుస్తారో సమాధానం చెప్పాలన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడే బీఆర్ఎస్ నాయకులారా ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఈ మీ చర్యల పట్ల ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు గైర్హాజరు అవుతున్న వ్యక్తి అరెస్ట్



**బెల్లంపల్లి,ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా :బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిష్టంపేట గ్రామానికి చెందిన లింగం రాజు అనే యువకుడ్ని అరెస్టు చేసి బెల్లంపల్లి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. వివరాల ప్రకారం రాజు అనే యువకుడు పై కొన్ని కేసులు నమోదు కావడంతో అతను కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతుండడంతో అతనిని బుధవారం రోజు అరెస్టు చేయడం జరిగిందన్నారు . అరెస్టు చేసిన ఆ యువకుడ్ని బుధవారం రోజున బెల్లంపల్లి జడ్జి ముందు హాజరు పరిచి అనంతరం ఆసిఫాబాద్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వాన్ని కూలుస్తామన్న బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ఫైర్

**కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వం లో నిరసన ప్రదర్శన**

**బీఆర్ఎస్ నాయకులారా ఖబడ్దార్ అని హెచ్చరిక**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** తెలంగాణలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కూలుస్తామన్న కొత్త ప్రభాకర్ రెడ్డి పై రాజద్రోహం కే సు పెట్టాలని ఆదిలాబాద్ కాం గ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జికంది శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశా రు. బుధవారం పెద్ద ఎత్తున హా జరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పట్టణంలో ఆయన నిరసన ప్ర దర్శన చేపట్టారు.కేసీఆర్ కేటీ ఆర్ కొత్త ప్రభాకర్ రెడ్డి ల ఫ్లెక్సీ లు పట్టకుని వ్యతిరేకంగా నినా దాలు చేశారు. కేసీఆర్ కేటీఆర్ అండచూసుకుని రెచ్చిపోయి మాట్లాడుతున్న కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేలను కొని ప్రభు త్వాన్ని కూలుస్తామని మాట్లా డటం వారి అహంకారానికి నిదర్శన మన్నారు.ప్రజలకు సన్న బియ్యం ఇస్తున్నందుకు కూలుస్తారా ..మంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నం దుకూ కూలుస్తారో సమాధానం చెప్పాలన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడే బీఆర్ఎస్ నాయకులారా ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఈ మీ చర్యల పట్ల ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిపై ఎంపీ ఎమ్మెల్యే ఆలోచన విధానంలో మార్పు రావాలి

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్16, (ప్రజా జ్యోతి)** బిజెపి, కాంగ్రెస్ పార్టీల గ్రాఫ్ త గ్గు తుందని మాజీ మంత్రి జో గు రామన్న అన్నారు. మో స పూరిత హామీలే తప్ప యువ త భవిష్యత్తును ప్రశ్నార్థకం గా మార్చుతున్నాయని,మండిపడ్డారు. మంగళవారం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చేరికల కార్యక్రమాన్ని చేపట్టా రు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పలువురు బిజెపి కాం గ్రెస్ పార్టీకి చెందిన యువకులు బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి జోగు రామన్న పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భగత్ నరేష్, శరత్ నిఖిల్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. అనంతరం జోగు రామన్న గారు మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని జోగు రామన్న మండిపడ్డారు. అంతేకాకుండా కాంగ్రెస్ బిజెపిల గ్రాఫ్ పూర్తిగా తగ్గిపోతుందని మరోసారి సీఎం కేసీఆర్ రావాలని ప్రజలు కోరుతున్నారని ఆక్షేపించారు. బిజెపి గ్రాఫ్ తగ్గుతుందని స్థానిక బిజెపి ఎంపీ ఎమ్మెల్యే ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై వారి వ్యవహరిస్తున్న వ్యవహార శైలి ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. కేంద్ర పరిధిలోని ఆదిలాబాద్ సీసీఐ పరిశ్రమ ఎయిర్పోర్ట్, ఆర్మూర్ రైల్వే లైన్, అంశాలపై కేంద్రంపై ఒత్తిడి పెంచడంలో ఎంపీ ఎమ్మెల్యేలు విఫలమయ్యారన్నారు.. పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్యం విద్య అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాత్రమే సాధ్యమైంది అన్నారు. జిల్లా అభివృద్ధి విషయంలో స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు వారి ఆలోచన విధానాన్ని మార్చుకొవాలని జోగు రామన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్ దమ్మపా ల్, ఇజ్జగిరి అశోక్, ఉగ్గే విట్టల్, సంజు, భగత్ నరేష్ శరత్ పాల్గొన్నారు,

# ప్రభుత్వ పాఠశాల వంట గదిలో పురుగుల మందు కలిపిన వ్యక్తి అరెస్టు

మొదటి పేజీ తరువాయి...

సర్పంచిని, స్థానిక పెద్దలను వి చారించగా అది పురుగుల మందు అని తేలడంతో టీచర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇచ్చో డ పోలీసులు విచారణ చేపట్టి అనుమానితుని అరెస్టు చేశా రు. అనుమాని తుడైనసోయం కిస్టు ధర్మపురి గ్రామం గోండు గూడ గ్రామ నివాసి ని విచా రించగా తానే తన సోదరుడి ఇల్లు నిర్మల్ నుండి పురుగుల మందు తీసుకొని వచ్చి పాఠ శాల వంటగది తాళాన్ని పగ లగొట్టి ఇట్టి చర్యను చేపట్టి న ట్టు ఒప్పుకున్నాడని తెలియ జేశారు. సోయం కిస్టు కుటుంబ కలహాల కారణంగా మానసి కంగా ఆందోళనతో నిరాశతో ఉన్న విషయాన్ని తెలుసుకోవ డం జరిగింది. ఇంట్లో వారి పై కోపంతో, ఇంటి నుండి బయ టకు పంపకుండా పనికి పంప కుండా ఉండడంవల్ల ఇలాంటి చర్యలకు చేపట్టినట్టు తెలిపా రు. నిందితున్ని అరెస్టు చేసి ఇ చ్చోడ పోలీస్ స్టేషన్ లో క్రై మ్ నెంబర్ 103/25 తో సెక్ 329 (4),324(6), 331(8), 332 బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు న మోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనలో పాఠ శాల విద్యార్థులకు ఎలాంటి అపాయం జరగలేదని, ఘ ట నపై మంగళవారం ఉట్నూర్ ఏ ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఇ చ్చోడ సిఐ భీమేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

# మహిళల రక్షణకై ఆదిలాబాద్ షీ టీం బృందం

**మహిళలు, చిన్నారుల, విద్యా ర్థినీ ల సమస్యలపై షీ టీం బృందాన్ని సంప్రదించాలి**

**ఆదిలాబాద్ పట్టణంలో యువ తిని వేధిస్తున్న యువకుని పై కేసు నమోదు**

**హైదరాబాద్ నుండి ఆదిలాబా ద్ కి రప్పించి షీ టీం స్పెషల్ ఆపరేషన్**

**షీ టీం కొరకై 8712659953 నంబర్ని సంప్రదించాలి**

**షీ టీం ఏఎస్ఐ బి సుశీల**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** మహిళల, విద్యార్థినీల రక్షణకై ఆదిలాబాద్ షీ టీం బృందం 24 గంటలు అప్రమత్తమై అం దుబాటులో ఉంటూ విధులను నిర్వర్తిస్తుందని ఆదిలాబాద్ షీ టీం బృందం ఇంచార్జ్ బి సునీ త తెలిపారు. ఆదిలాబాద్ ప ట్టణానికి సంబంధించిన ఒక మహిళను హైదరాబాదులో చార్మినార్ వద్ద బట్టల దుకా ణంలో పనిచేస్తున్న షేక్ రహీం %ం/శీ% రఫిక్ అనే వ్యక్తి యువతి తో దిగిన ఒక ఫోటో ఆధారం చేసుకొని తనను సోషల్ మీడి యా లో తనపై దుష్ప్రచారం చేస్తూ, వేధిస్తూ, తనతో గడపా లని వేధిస్తూ ఉండడంతో యు వతి ఆదిలాబాద్ షీ టీం బృం దాన్ని ఆశ్రయించింది. దీనికి స్పందించిన ఆదిలాబాద్ షీ టీం బృందం నేరస్థున్ని ఆదిలా బాద్ కి రప్పించి బుధవారం ఉదయం స్థానిక ద్వారకా నగర్ వద్ద ఒక ప్రైవేటు లాడ్జి వద్ద పట్టుకొని అరెస్టు చేశారు. నేర స్థునిపై ఆదిలాబాద్ ఒకటో ప ట్టణ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెం బర్ 170/25 తో %బ/ంవష% 77, 78(1)(2) బి ఎన్ ఎస్, 68(%ఖ%) ఐ టి యాక్ట్ 2000 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చే యడం జరిగిందని తెలిపారు. మహిళలు యువతులు జిల్లా వ్యాప్తంగా ఎలాంటి సమస్యలు ఉన్నా , పని ప్రదేశాలలో సమ స్యలున్నా కళాశాలలో వేధిం పులకు గురైన ఆదిలాబాద్ షీ టీం బృందం ఎల్లవేళలా అందు బాటులో ఉంటుందని తెలిపా రు. ఆదిలాబాద్ షీ టీం బృం దాన్ని సంప్రదించడానికి 8712659953 నంబర్ని సంప్ర




దించాలని తెలిపారు. ఈ ఆప రేషన్ లో షీ టీం సభ్యులు పాల్గొన్నారు.



## కోర్టుకు గైర్హాజరు అవుతున్న వ్యక్తికి జైలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి కాంట్రాక్టర్ బస్తీకి చెందిన నలిగంటి దయాకర్ అనే యువకుడిని అరెస్టు చేసి బెల్లంపల్లి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు 1 టౌన్ సీఐ దేవయ్య తెలిపారు. నలిగంటి దయాకర్ అనే యువకుడిపై కేసు నమోదు కావడంతో అతను కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. అతడిని బుధవారం అరెస్టు చేసి ఆసిఫాబాద్ జిల్లా జైలుకు తరలించామని తెలిపారు.



## ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణం కాల్టెక్స్ ఏరియాలో టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాల వినియోగం రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, పరిశోధనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రతి ఒక్కరు తమ ఇండ్లు, వ్యాపార సముదాయాల వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని బుధవారం సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ మహేందర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దేశిదారు బాటిల్లు స్వాధీనం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లిలోని హనుమాన్ బస్తీలో దేశీదార్ అమ్ముతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు కోట సారమ్మ అనే మహిళ ఇంట్లో తనిఖీ చేయగా 50, 90 ఎంఎల్ దేశీదార్ బాటిల్లు లభించాయని బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ దేవయ్య తెలిపారు. బాటిల్లను సీజ్ చేసి, దేశీదార్ అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.




## నీళ్ల కోసం లోడ్ ఎక్కిన కార్మిక కుటుంబాలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి)** మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తాండూరు మండలం మాదారం టౌన్షిప్ ప్రజలు బుధవారం రోజున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు, రెండు రోజుల్లో నీటి సమస్య పరిష్కరిస్తామని ఆమె ఇచ్చిన ఎస్ఈ టౌన్ బియ్యం రాయమల్లు, సివిల్ డివిజన్ జీఎం భాష హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

## బెల్లంపల్లి అరవింద్ గ్యాస్ ఏజెన్సిలో ఘరానా మోసం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి)**



మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి పట్టణ భారత్ గ్యాస్ ఏజెన్సీలో ఘరణ మోసాలు జరుగుతున్నాయని వెలుగులోకి వచ్చాయి.కన్నెపల్లి మండల్ కోణంపల్లి గ్రామం కు చెందిన కొండగొర్ల రాజుబాయి అనే మహిళా వృద్ధురాలు కుమారుడైన చంద్రశేఖర్ ఈనెల 15న గ్యాస్ బుకింగ్ చేయడానికి ఏజెన్సీకీ వచ్చి గ్యాస్ బుక్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొండగొర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ...గ్యాస్ ధర 927 కాగా నేను 1000 ఇచ్చి గ్యాస్ బుకచేస్కున్నానని,తిరిగి నాకు రావాల్సిన 73 రూపాయలకు బదులు 70 రూపాయలు ఇచ్చి చిల్లర లేవని, ఇవ్వము అని అన్నారన్నారు.ఒక్కొక్కరి వద్ద 3 రూపాయల చొప్పున గ్యాస్ ఏజెన్సిలో మోసాలతో కొన్ని లక్షల రూపాయలు దండుకుంటున్నారు.మా గ్యాస్ కనెక్షన్ కు సురక్ష పైపు లేదని అట్టి పైపు మార్చాలని ఒత్తిడీ చేసారన్నారు. కాని మా గ్యాస్ పైపుకు 2029 వరకు వారంటీ ఉందన్నారు.గ్యాస్ ఏజెన్సీ వారు అమాయక కంజుమర్లను బెదిరిస్తు వారి గ్యాస్ బిజీనెస్ చేస్తున్నారన్నారు.గ్యాస్ సిలిండర్లు స్థానిక హొటల్ యాజమాన్యానికి ఎక్కువ ధరలకు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు.ఇట్టి విషయంలో 15తారీకు రోజున జిల్లా కలెక్టర్,బెల్లంపల్లి ఆర్డీఓ,సివిల్ సప్లై డిపార్ట్మెంట్ లకు పిర్యాదు ఇచ్చానన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపించి గ్యాస్ ఏజెన్సీ వారి చేతిలో మోసపోతున్న ప్రజలను న్యాయం చేయాలనీ వారు కోరారు.



## పేపర్ మిల్లులో ఎన్నికలు నిర్వహించాలి

**అగ్రిమెంట్ పై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించాలి**

కాగజ్ నగర్ రూరల్ : ఏప్రిల్16 (ప్రజాజ్యోతి) కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ఎస్పీఎం పర్మినెంట్ అండ్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అర్షద్ హుసైన్ అదిలాబాద్ కార్మిక శాఖ సీనియర్ అసిస్టెంట్ హరికృష్ణ కు యూనియన్ అన్యువల్ రిటర్న్స్, సంబంధిత డాక్యుమెంట్స్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అర్షద్ హుసైన్ మాట్లాడుతూ 2018 పేపర్ మిల్లు పునః ప్రారంభమై ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కార్మికులను పూర్తిస్థాయిలో విధుల్లోకి తీసుకోకుండా ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగాలు ఇస్తూ జె.కె. యజమాన్య%శీ% స్థానికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, స్థానిక కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తూ ఇతర రాష్ట్రాల వారికి ఎక్కువ వేతనాలు ఇస్తున్నారని, కార్మికులకు 30 లీవ్ ఉండగా జె.కె.యాజమాన్యం నాలుగు లీవ్లను తొలగించారని. మిల్లులో కార్మికులకు క్యాంటీన్ సౌకర్యము లేదన్నారు. యాజమాన్యం, కార్మిక కమిటీ, కార్మికుల సంతకాలు ఫ్రాజరీ సంతకాలతో గోప్యంగా నాలుగు సంవత్సరాల అగ్రిమెంట్ చేసి కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు. మిల్లులో కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు లేకపోవడంతో కార్మికులపై యజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుదన్నారు. కార్మికులు యాజమాన్యానికి ప్రశ్నిస్తే సస్పెండ్లు చేస్తూ వేధిస్తున్నారని, కార్మిక హక్కులు సాధించుకోవాలంటే కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలని. సొసైటీ డబ్బులు, అగ్రిమెంట్ పై ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈర్ల.సతీష్ కుమార్.ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం. జాయింట్ సెక్రెటరీ రాంకి. ట్రెజరర్ మల్లికార్జున్. పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో మంత్రుల పర్యటన

**మొదటి పేజీ తరువాయి...**

సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయా లని కలెక్టర్ అధికారులను ఆదే శించారు. అన్ని ఏర్పాట్లు పక ద్భందీగా చేయాలనీ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసు కోవాలని, ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమా నికి ఆన్ని మౌళిక వసతులు కల్పించాలని, పోలీస్ బందోబ స్తు, తదితర ఏర్పాట్లు పక ద్భందీగా చేయాలనీ అధికారు లను ఆదేశించారు.వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చే యాలని తెలిపారు.భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం అమలు పై పిపిటి ద్వార ప్రజలకు అవగా హన కల్పించడం జరుగుతుం దని,అందుకు ప్రొజెక్టర్, స్క్రీన్ ఏర్పాట్లు, అంతరాయం లేకుం డా విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టాలని ఆన్నారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, రెవెన్యూ డివిజన ల్ అధికారి వినోద్ కుమార్, త హసిల్దార్, ఎంపిడిఓ, తదిత రులు ఉన్నారు.

మంత్రి సీతక్క జిల్లాలో పలు కార్యక్రమాలను ప్రారంభించ నున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గు ప్తా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మొదటగా ఇం ద్రవెల్లి అమరవీరుల సభ ఏ ర్పాట్లను పరిశీలించారు. 198 1లో జరిగిన కాల్పుల్లో ప్రాణా లు కోల్పోయిన అమరవీరుల కు ఏప్రిల్ 20 న ఏర్పాటు చే యనున్న అమరవీరుల సభ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. అనంత రం పోస్ట్ మెట్రిక్ బాలికల వస తిగృహంలో సైన్స్ ల్యాబ్ లంచ్ ఏర్పాట్లను పరిశీలించారు. మావల గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఇంది రమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించి ఆన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపా రు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ కాజల్, సబ్ కలెక్టర్ యువరా జ్, ఈఈ ట్రైబల్, ఛైర్మెన్ నా గోరావ్, అధికారులు, తదిత రులు ఉన్నారు.

### క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాలకు

# పుస్తకాలు పారదర్శకంగా ఆడిట్ నిర్వహించాలి

### మహిళా సంఘాలను బలోపే తం కోసం కృషి చేయాలి

### పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** క్షేత్రస్థాయిలో స్వయం సహాయ క సంఘాల పుస్తకాలను పార దర్శకంగా పకడ్బందీగా ఆడిట్ నిర్వహిస్తూ మహిళా సంఘాల ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని ఆదిలాబాద్ జిల్లా పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్ సిఆర్పిలను కోరారు. బుధవా రం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని టీటీడీసీ కార్యాలయంలో గత రెండు రోజుల నుంచి క్షేత్ర స్థాయిలో ఆడిట్ సీఆర్పీలకు మహిళా సంఘాల లావాదే వీలు, ఆడిట్ నిర్వహణ పై అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలోని మహిళా సంఘాల పుస్తకాల ఆడిట్ నిర్వహణ, క్షే త్రస్థాయిలో ఏవిధంగా నిర్వ హించాలి,పుస్తకాల నిర్వహణ ఎలా ఉంది, క్షేత్రస్థాయిలో మ హిళా సంఘాల పుస్తక నిర్మాణ సమావేశాలు నిర్వహణ ఏ వి ధంగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో సంఘాల పనితీరు ఏ విధంగా ఉంది, రెండు రోజులు శిక్షణలో క్షేత్రస్థాయిలో మహిళా సంఘా లలో జరిగిన లావాదేవీలను పరిశీలించారు. తదితర అంశా ల పైన టిటిడిసి కేంద్రంలో పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్ ఆడి ట్ సిఆర్పి లను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ క్షేత్రస్థాయి లో సంఘాల పనితీరు బాగాలే దని కాబట్టి నూతనంగా ఆడిట్ సీఆర్పీలుగా శిక్షణ తీసుకున్న మీరు క్షేత్రస్థాయికి వెళ్లి మహి ళా సంఘాలకు ప్రత్యేక సమా వేశాలు నిర్వహించి ప్రతి ఒక్క లావాదేవీల పైన ప్రార్థన, పరిచ యాలు పంచ సూత్రాలంటే ఏమిటి? బ్యాంకు లాభాలు ఎ లా చేసుకోవాలి తీసుకున్న అప్పుని ఏ విధంగా కట్టాలి, బ్యాంకు రుణాలు, స్త్రీది డి రుణాలు, ఎలా పొందాలి,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చే స్తున్న పీఎంఈజీపి, పీఎం ఎఫ్ ఎం ఈ వడ్డీ లేని రుణాలు, ఏ విధంగా సంఘాలకు వస్తాయి, కేంద్ర, ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభు త్వం స్వయం శాఖ సంఘంలో ని పేద నిరుపేద మహిళలకు అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ పథకాల పైన అవగాహన క ల్పించి క్షేత్రస్థాయిలో సంఘాల ను బలోపేతం చేసి ప్రతి స్వ యం సహాయక సంఘం తమ పనులు తాము చేసే విధంగా వారిని చైతన్యవంతం చేయాల ని ఆడిట్ సిఆర్పిలను కోరారు. క్షేత్రస్థాయిలో మహిళా సంఘా లకు నిర్వహించిన ఆడిట్ లో మంచి చెడులను జరిగిన లా వాదేవీలను అడిగి తెలుసుకు న్నారు. రాబోయే రోజులలో ఆడిట్ సి అని పేరుగా రాణిస్తే భవిష్యత్తులో అంతర్గత రా ష్ట్రంలో సీఆర్పీలుగా పనిచేయ డానికి మంచి అవకాశం వస్తుం దని అన్నారు. కాబట్టి ఈ శిక్షణ ను క్షేత్రస్థాయిలో నిరుపేద మ హిళా సంఘాల అభివృద్ధి కో సం వారికి విద్యావంతులు చే యడం కోసం కృషి చేయాలని సిఆర్పి లని పిడి డిఆర్డిఓ రాథో డ్ రవీందర్ కోరారు. ఈ సమా వేశంలో డిఆర్డిఏ అడిషనల్ ఏపీ డి జాదవ్ గోవిందరావు ఫైనాన్స్ డీపీఎం బాదావత్ నరేందర్, ఆడిట్ సిబిఐ ఎడిట ర్లు గంగాధర్, రాజేందర్, శ్రీని వాస్ చివరి రోజు శిక్షణకు హా జరైన 17 మండలాల నుంచి వచ్చిన ఆడిట్ సీఆర్పీలు తది తరులు పాల్గొన్నారు.

# 20 ఇంద్రవెల్లి సభకు భారి జనం రావాలి

### తుడుందెబ్బ రాష్ట్ర కొకన్వీనర్ గోడం గణేష్ వాల్ పోస్టర్స్ విడుదల

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** ఇంద్రవెల్లి అమరవీరుల ఆశ య సాధన సమితి రగల్ జెండా ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 న ఇంద్రవెల్లి అమరులకు ఘ నంగా నివాళులు అర్పించాల ని, వాల్ పోస్టర్లు ఆదివాసి నా యకులు విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ఇంద్రవెల్లి అమరవీరుల ఆశయ సాధన సమితి కమిటీ సభ్యులు తు డుం దెబ్బ రాయి సెంటర్స్ జిల్లా మేడి సార్ మేడి, వివిధ కుల సంఘాల నాయకులు హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ గోడం గణేశ్, మాట్లా డుతూ జల్ జంగల్ జమీన్ పై ఇప్పటికీ ఆదివాసులకు హక్కు కల్పించబడలేదు అమరులు జై జంగల్ జమీన్ కోసం భూమి బుక్తి విముక్తి కోసం స్వేచ్ఛ స్వయం పరిపాలన కోసం వడ్డీ వ్యాపారుల పారెస్ట్ అధికారుల ఆగడాలు దౌర్జన్యాలు పెట్టుబడిదారులు జులుం నశించాలని ఆరోజు రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో ఆదివాసులు మీటింగు నిర్వహించడం కొరకు ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ఆదివాసి ప్రజలు సమూహాలు దండోపతండాలు తరలివస్తున్న తరుణంలో అప్పటి ఉన్న పోలీస్ అధికారులు ప్రభుత్వానికి తప్పుడు సంకేతాలు పంపించి ఆదివాసులపై దమన కాండకు పాల్పడి నేటికీ ఎన్నో సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు ఇక్కడ నివాళు లు అర్పించాలంటే ఆకాంక్షాలు విధించేవారు కానీ నేడు ఇప్ప టి ఉన్న తెలంగాణ ప్రభుత్వం అమరవీరులకు గౌరవించి వారికి అధికారికంగా నివాళు లు అర్పించే కార్యక్రమాన్ని ప్ర భుత్వం అధికారికంగా నిర్వ హిస్తుంది కాబట్టి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తరఫున తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యే కంగా ధన్యవాదాలు తెలియ జేస్తా ఉన్నాము అదేవిధంగా ఆరోజు అమరులైనటువంటి కుటుంబాలకు మౌలిక సదు పాయాలు కల్పిస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేస్తూ ప్రభుత్వం ప్రతి విషయంలో సానుకూలత ఉన్నపటిగాను ఆ కుటుంబాలకు ఆదుకోవాలని మరోసారి మీకు విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు 20,నా జరగబోయే ఆదివాసి ల నివాళి అర్పించు కార్యక్రమాన్ని బాధ్యతగా ఎలాంటి అడ్డంకులు లేకుండా నిర్వహించాలని ప్రతి కార్యక్రమం సజావుగా సాగేటట్టు మా వంతు సహకారాన్ని పూర్తిగా ఉంటదని జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను అదేవిధంగా ఇక్కడ సౌకర్యాలు అన్ని దృష్టిలో పెట్టుకొని కల్పించాలని ఎవరికీ ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరికి కూడా నివాళులు అర్పించేటట్టు సౌకర్యాలు



కల్పించాలని పిఓ గారికి జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మేడి ఆ ఆ రాయి సెంటర్ల మేడిలు ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు విద్యార్థి యువజన సంఘాలు గ్రామ పటేళ్లు తదితరులు పాల్గొన్నారు

**గోడం గణేష్**
**తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

మెస్రం దుర్గుపటేల్, జిల్లా సార్ మేడి , తోడశం నగరావు, ఇంద్రవెల్లి రగల్ జెండా ఆశయ సాధన కమిటీ చైర్మన్, ముక్కాడే ఉత్తం ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, పెందుర్ దాదిరావు, జిల్లా అధ్యక్షులు, వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి , కోరింగ సుంకట్ రావుఎ మాజీ సర్పంచ్ ఇంద్రవెల్లిఎ మెస్రం చిన్ను పటేల్ వడ్గం, సార్మేడి, కొట్నక్ దేవ్షావ్, నర్సాపూర్ సార్మెడి, మెస్రం ఆనంద్ రావు, పుర్క చిత్రు మండల అధ్యక్షులు, సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆత్రం గణపతి ఆదిలాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు తొడసం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.